క్లుప్తంగా

కమిటీ ఎన్నిక



వాజేడు: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మండల స్థాయి అండర్ 14 క్రీడల కమిటీని ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా ఎంఈఓ వెంకటేశ్వరరావు, సెక్రెటరీగా తెల్లం రాజ్యలక్ష్మి, జాయింట్ సెక్రెటరీగా నాగేందర్‌లను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో ఎఫ్ఎల్ఎన్ నోడల్ అధికారి స్వరూప్ సింగ్, తిరుపతి, పద్మ ఉన్నారు.

బియ్యం పంపిణీ



ఎస్ఎస్‌తాడ్వాయి: మండల కేంద్రంలోని ఎస్టీ కాలనీకి చెందిన సెల్ఫ్‌మెన్ బంగారి లక్ష్మీకాంత ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం పరామర్శించారు. ఎమ్మెల్యే సీతక్క పంపించిన క్వింటా బియ్యాన్ని బాధిత కుటుంబానికి పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇర్ప సునీల్‌దొర, సహకార సంఘం మాజీ చైర్మన్ పాక సాంబయ్య, గ్రామ కమిటీ అధ్యక్షుడు పాక రాజేందర్, వార్డు సభ్యుడు బంగారి రమేష్, నాయకులు సాదు చక్రపాణి, వెంకటేశ్ ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు..



వెంకటాపురం(ఎం): మండలంలోని లక్ష్మీదేవిపేట పరిధిలోని పట్వారిపల్లె గ్రామానికి చెందిన రమాదేవికి సీఎం సహాయ నిధి కింద మంజూరైన రూ.32,500 విలువ గల చెక్కును శుక్రవారం జెడ్పీ కార్యాలయంలో ఎంపీపీ బుర్ర రజిత అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ జహీర్ భాషా, రైతుబంధు జిల్లా కమిటీ సభ్యులు కూరెళ్ల రామాచారి, మండల మైనార్టీ అధ్యక్షులు మహ్మద్ అస్లాం భాష, జిల్లా యువజన అధ్యక్షుడు కోకిల మహేష్, రామన్నాపూర్ వార్డు సభ్యులు బామిండ్లపల్లి అనిల్, నాయకులు అలీ మియా తదితరులు పాల్గొన్నారు.

మొలకెత్తని మిర్చి విత్తనాలు



వాజేడు: రైతులు పోసిన మిర్చి విత్తనాలు పూర్తి స్థాయిలో మొలకెత్తక పోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మండల పరిధిలోని ధర్మవరం, పేరూరు, రాంపురం గ్రామాల్లో రైతులు యూఎస్ 341 రక విత్తనాలను నారు పోశారు. రోజులు గడుస్తున్నప్పటికీ పూర్తి స్థాయిలో మొలకెత్తడం లేదని రైతులు తెలుపుతున్నారు. నారు కొనుగోలు చెయ్యాలంటే ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. మొలకెత్తని నారు మడులను సీపీఎం పార్టీ నాయకులు పరిశీలించారు. ప్రభుత్వం రైతులకు న్యాయం చెయ్యాలని డిమాండ్ చేశారు.

బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి



ములుగు రూరల్: దుప్పట్లు అందిస్తున్న ఎమ్మెల్యే సీతక్క



ఏటూరునాగారం: కోతకు గురైన భూమిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

ములుగు రూరల్: వరద బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని ఎమ్మెల్యే సీతక్క ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా ఇళ్లు మునిగిన కుటుంబాలకు గొంది మల్లారెడ్డి -నర్సమ్మ మెమోరియల్ ట్రస్టు సాయంలో ఎమ్మెల్యే శుక్రవారం గోవిందరావుపేట మండల కేంద్రంలోమ 150 కుటుంబాలకు దుప్పట్లును అందజేసి మాట్లాడారు. జిల్లాలో వరదల కారణంగా 15 మంది మృతిచెందిన సీఎం కేసీఆర్ కనీసం ఫాంహౌజ్ నుంచి బయటకు రాకపోవడం సిగ్గుచేటని అన్నారు. మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ, సీతారాంనాయక్, సోమయ్య, ప్రభాకర్, క్రాంతి, నాగమణి, సారయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఏటూరునాగారం: అమెజాన్ సంస్థ సహకారంతో గంటలకుంట, బూటారంలోని వరద బాధితులకు వంట సామగ్రిని అందజేసినట్లు ఎమ్మెల్యే సీతక్క తెలిపారు. శుక్రవారం బూటారం గ్రామంలోని ఆమె మాట్లాడారు. రోడ్డు మరమ్మతులు చేయించి వరద ముంపు బాధితులకు ప్రభుత్వమే ఇళ్లు నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు.

బూటారానికి పొంచి ఉన్న ప్రమాదం

మండలంలోని బూటారం గ్రామానికి జంపన్న వాగు వరద పొంచి ఉందని ఎమ్మెల్యే సీతక్క అన్నారు. ఇటీవల వరదలకు ఒడ్డు, పంట పొలాలు కోతకు గురవుతున్న ప్రాంతాన్ని పరిశీలించారు. వరద గ్రామంలోకి వచ్చిందని, దానివల్ల బాధితులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం స్పందించి పరిష్కార మార్గం చూపాలన్నారు.

పరామర్శ

మండల కేంద్రంలోని మండల పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు తండ్రి ఇటీవల మృతి చెందగా ఆయన దశదిన కర్మకు ఎమ్మెల్యే సీతక్క హాజరై కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఇర్సవడ్ల వెంకన్న, గుడ్ల దేవేందర్, ఎల్లయ్య, అప్సర్, మధుబాబు, సులేమాన్, గియా, రాంబాబు, అక్బర్, రమేష్, లక్కి, అక్షిత్ పాల్గొన్నారు.

పోడు భూములకు పట్టాల పంపిణీ



వెంకటాపురం(కె): పట్టాలు అందజేస్తున్న ఎమ్మెల్యే పొదెం వీరయ్య



వాజేడు: కల్యాణలక్ష్మి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే

వెంకటాపురం(కె): మండల పరిధిలోని ఎదిర, సూరవీడు, ఆలుబాక, రామచంద్రాపురం, పాత్రాపురం పంచాయతీల్లో శుక్రవారం పోడు పట్టాల పంపిణీ కార్యక్రమం భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం చాలా మంది గిరిజనుల సాగులో ఉన్న భూములకు హక్కు పత్రాలు, పట్టాలు ఇవ్వలేదని అన్నారు. త్వరలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అందరికీ హక్కు పత్రాలను ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం పీఏసీఎస్ అధ్యక్షుడు చిడెం మోహనరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సైయ్యద్ హుస్సేన్, ఎంపీటీసీలు కొండపర్తి సీతదేవి, జయమ్మ, సర్పంచ్‌లు కారం కన్నయ్య, కృష్ణార్జునరావు అట్టం సత్యనారాయణ, నాయకులు క్రాంతితో పాటు తదితరులు ఉన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

వాజేడు: కల్యాణలక్ష్మి చెక్కులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పొదెం వీరయ్య అన్నారు. స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శుక్రవారం 40 మంది లబ్ధిదాలకు కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాగారం సర్పంచ్ తల్లడి ఆదినారాయణ, జెడ్పీటీసీ పుష్పలతతో పాటు తదితరులు పాల్గొన్నారు.

గుడిసె వాసులకు 'గృహలక్ష్మి' అమలు చేయాలి



మాట్లాడుతున్న పోరిక శ్యామెల్ నాయక్

ములుగు: జిల్లాలోని వెంకటాపురం(ఎం) పరిధి ఎర్రిగట్టమ్మ ఆలయ సమీపంలోని హార్టికల్చర్ భూముల్లో కొంతకాలంగా గుడిసెలు వేసుకొని జీవిస్తున్న వారికి గృహలక్ష్మి పథకాన్ని అమలు చేయాలని సామాజిక న్యాయ వేదిక ములుగు నియోజకవర్గ అధ్యక్షుడు పోరిక శ్యామెల్‌నాయక్ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం గుడిసె వాసులతో కలిసి మాట్లాడారు. అర్హులను గుర్తించి తగిన న్యాయం చేయాలని అన్నారు. జిల్లా కేంద్రంలో వైద్య శాఖ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. కొంత మంది వైద్యులు తమతమ క్లీనిక్‌లపై చూపిస్తున్న శ్రద్ధ, రోగులపై చూపకపోవడం బాధాకరం అని అన్నారు. ఆయన వెంట సామాజిక న్యాయవేదిక జిల్లా అధ్యక్షుడు కోరె రవియాదవ్, తదితరులు పాల్గొన్నారు.

వీఆర్ఏల సర్దుబాటు నిబంధనలకు విరుద్ధం



మాట్లాడుతున్న రాజేందర్‌గౌడ్

ములుగు: వీర్ఏలను ఇతర శాఖల్లో సర్దుబాటు చేయడం సర్వీస్ నిబంధనలకు విరుద్ధం అని హైకోర్టు మొట్టికాయలు వేసినా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం ఎంతవరకు సమంజసం అని కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్‌గౌడ్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రెవెన్యూ, హౌసింగ్, ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్‌ల వ్యవస్థను రాష్ట్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని అన్నారు. వీఆర్ఏలుగా రిటైర్మెంట్ అయిన వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు కల్పించేందుకు కారుణ్య నియమకాలను చేపట్టాలని అన్నారు. సమావేశంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బానోత్ రవిచందర్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు వంగ రవియాదవ్, మండల అధ్యక్షుడు ఎండీ చాంద్‌పాషా, అధికార ప్రతినిధి మునిన పల్లి కుమార్‌గౌడ్, జిల్లా కార్యదర్శి యాసం రవికుమార్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల భరత్‌కుమార్, పట్టణ అధ్యక్షుడు చింతనిప్పుల భిక్షపతి, పొడాల ఓం ప్రకాశ్, మట్టెవాడ తిరుపతి. శంకరయ్య, నూనేటి శ్యాం, ఎల్లావుల అశోక్, జక్కుల రేవంత్‌యాదవ్, ఎండీ అజ్జూ , షకీల్‌పాషా, బోడ రఘు, మాదారపు రాజు. సాంబయ్య, రఘువీర్, కృష్ణ, అనీల్, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

మిర్చి సాగుపై అవగాహన సదస్సు



అవగాహన కల్పిస్తున్న శ్రీనివాస్

కన్నాయిగూడెం: మండలంలోని ముప్పనపల్లిలో ఫర్టిలైజర్ డీలర్లు అబ్బు సతీష్, పల్లా శ్రీనువాస్ ఆధ్వర్యంలో రైతులకు మిర్చి సాగుపై శుక్రవారం అవగాహన కలిపించారు. ఈ సందర్భంగా విల్సన్ అగ్రిసైన్స్ అధికారి శ్రీనువాస్ మాట్లాడుతూ.. మిర్చి సాగులో యాజమాన్య పద్ధతులు పాటించి రైతులు అధిక దిగుబడి పొందాలని తెలిపారు. మర్చి నారును పెంచడం, మిర్చి పంటలపై తెగుళ్ల నివారణతో పాటు పలు అంశాలపై అవగాహన కల్పించారు.

వ్యాధులపై అప్రమత్తత అవసరం



మంగపేట: వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యాధికారి నిఖిల్ కూమార్



ఏటూరునాగారంలో..



వాజేడు: వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యాధికారి మహేందర్

మంగపేట: ప్రజలు వ్యాధులపై అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని బ్రాహ్మణపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి కారం నిఖిల్‌కుమార్ అన్నారు. మండలంలోని బ్రాహ్మణపల్లి పీహెచ్‌సీ పరిధిలోని రామచంద్రునిపేట(సంఘంపల్లి)లో వైద్యాధికారి నిఖిల్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు ప్రజలు పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తి గత పరిశుభ్రత పాటించాలన్నారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో 72 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ జయశ్రీ, ఏఎన్ఎం సీతారావమ్మ, ఆశాకార్యకర్త నాగమణి పాల్గొన్నారు.

ఏటూరునాగారం: కండ్లకలకలు వచ్చిన వ్యక్తులు జాగ్రత్తలు పాటించాలని, నల్లాటి అద్దాలు ధరించాలని, ఇంటికే పరిమితం కావాలని రొయ్యూర్ పీహెచ్‌సీ వైద్యురాలు సుమలత అన్నారు. శుక్రవారం మండలంలోని మానసపల్లి గ్రామంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కండ్లకలకలు వచ్చిన వారికి చికిత్సలు అందజేశారు. జ్వరం, ఇతర సమస్యలు వస్తే వెంటనే వైద్యులు, సిబ్బందిని సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ శారద, ఏఎన్ఎం సమ్మక్క, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

వాజేడు: వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాజేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి మహేందర్ అన్నారు. మండల పరిధిలోని కొంగాల, ప్రగళ్లపల్లి గ్రామాల్లో వైద్య శిబిరాలను నిర్వహించారు. కోటిరెడ్డి ఉన్నారు.

చెక్కు అందజేత



చెక్కు అందజేస్తున్న అధికారులు

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ కార్యాలయంలో ఇటీవల విద్యుత్ ప్రమాదానికి గురై మృతి చెందని శివాపురం గ్రామానికి చెందిన పుల్సం గౌతం భార్య సుమలతకు రూ.5లక్షల చెక్కును ఏడీఈ సుధాకర్ శుక్రవారం మండల కేంద్రంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూటీయూ రాష్ట్ర అధ్యక్షుడు పొదెం కృష్ణప్రసాద్, జీసీసీ డైరెక్టర్ పుల్సం పురుషోత్తం, పెసా కోఆర్డినేటర్ కొమురం ప్రభాకర్, ఏఈ అశోక్, సబ్ ఇంజనీర్ అఖిల శ్రీనివాస్ పాల్గొన్నారు.

గవర్నర్‌ను కలిసిన సాంబశివరెడ్డి



గవర్నర్‌తో సాంబశివరెడ్డి, నాయకులు

మంగపేట: మండలంలోని అకినేపల్లిమల్లారం గ్రామానికి చెందిన జాతీయ మిర్చీ టాస్క్‌ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో గవర్నర్ తమిళిసై సౌందర్యరాజన్‌ను శుక్రవారం కలిసి యాలకులతో తయారు చేసిన సుగంధ హారం, నాగలిని బహూకరించారు. ఈ సందర్భంగా సాబశివరెడ్డి మాట్లాడుతూ.. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో పాటు వరదల కారణంగా ములుగు, భూపాలపల్లి జిల్లాల్లో అపార నష్టం జరిగిందని, ఆయా జిల్లాల్లోని ప్రజలను, రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశామన్నారు. మంగపేట మండలంలో నిర్వహించనున్న సుగంధ పంటల రైతు శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గవర్నర్‌ను ఆహ్వానించామని, ఆదే విధంగా మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనర్సింహస్వామి ఆలయాన్ని సందర్శించి ఆలయ అభివృద్ధికి తోడ్పాటును అందించాలని కోరామన్నారు. ఆయన వెంట స్పైసెస్ బోర్డు డిప్యూటీ డైరెక్టర్ గాదె లింగప్ప, సమ్మిరెడ్డి ఉన్నారు.

ఆర్థిక సాయం అందించాలి

ఏటూరునాగారం: కన్నాయిగూడెం మండలంలోని ఐలాపురం గ్రామానికి చెందిన మల్లెల లక్ష్మయ్య కుమారుడు మల్లెల గంగాధర్ బ్రెయిన్ స్ట్రోక్ వచ్చి కోమలోకి వెళ్లాడు. దీంతో బాదితుడికి ఆర్థిక సాయం అందించాలని తుడుందెబ్బ నాయకుడు పులిశె బాలకృష్ణ, శివ ఐటీడీఏ ఏపీఓ వసంతరావుకు వినతి పత్రాన్ని అందజేసి సమస్యను వివరించారు.

క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు



ప్రతిజ్ఞ చేస్తున్న వైద్య సిబ్బంది

వాజేడు: మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలను వైద్యులు మహేందర్, గ్నానస ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. అనంతరం క్షయ వ్యాధి నిర్మూలనకు కట్టిబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సూర్య ప్రకాశ్, కోటిరెడ్డి, ఆస్పత్రి సిబ్బంది ఉన్నారు.

నియామకం

ఏటూరునాగారం: తెలుగుదేశం మండల కమిటీని పార్టీ మహబూబాబాద్ లోకసభ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సూర్యప్రకాశ్‌రావు, జిల్లా ఇన్‌చార్జ్ ఎర్ల వెంకన్న ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో నియమించారు. మండల అధ్యక్షుడిగా ఎర్రమనేని రమణ, ప్రధాన కార్యదర్శిగా మామిడి లాలయ్య, తెలుగు యువత అధ్యక్షుడిగా చామర్తి మనోజ్, ప్రధాన కార్యదర్శులుగా చేలు రఘులను నియమించినట్లు సూర్యప్రకాశ్‌రావు తెలిపారు. గణపనేని శ్రీనివాసరావు, నర్సింగరావు, ఉప్పులూరి నాగ రాకేష్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ

ఏటూరునాగారం: అంగన్‌వాడీ చిన్నారులకు ఆట, పాటలతో కూడిన విద్యను అందించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అఫ్రీన్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్పర్ స్వరూప, ఆశవర్కర్ మాధవి, శారద పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్‌లో మరమ్మతుల దృష్ట్యా నేడు(శనివారం) ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ అశోక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

వరద బాధితులకు చేయూత



ఎస్ఎస్ తాడ్వాయి: నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న సభ్యులు



ఏటూరునాగారం:వంట పాత్రలు ఇస్తున్న సభ్యులు



సరుకులు అందజేస్తున్న బ్లడ్ డోనర్స్ సభ్యులు

ఎస్ఎస్ తాడ్వాయి: మండలంలోని ఊరట్టం గ్రామంలోని వరద బాధితులకు భూపాలపల్లి సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులను శుక్రవారం పంపిణీ చేశారు. ఎమ్మెల్యే సీతక్క పిలుపుమేరకు సింగరేణి కాలరీస్ కంపెనీ ఆధ్వర్యంలో సింగరేణి ఎంప్లాయీస్ వైఫ్ అసోసియేషన్ సభ్యులు ఒక్కొక్క బాధిత కుటుంబానికి రూ.500 నగదు, నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వరద బాధితులకు సాయం అందించి ఆదుకోవాలని ఎమ్మెల్యే సీతక్క పిలుపుతో సాయం అందించామన్నారు. నగదు సాయం, నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన సింగరేణి ఎంప్లాయీస్ వైఫ్ అసోసియేషన్ వారికి వరద బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఏరియా సేవా అధ్యక్షురాలు మాధవి శ్రీనివాసరావు, లేడీస్ క్లబ్ సెక్రెటరీ మణి భాను ప్రసాద్, సేవా సెక్రెటరీ లక్ష్మి, డీవైపీఎం శ్యామ్ ప్రసాద్, కోఆర్డినేటర్ ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్, సర్పంచ్‌లు ఇర్ప సునీల్, శ్రీధర్, సహకార సంఘం మాజీ చైర్మన్ పాక సాంబయ్య, ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకన్న, సీతక్క యువజన జిల్లా అధ్యక్షుడు చెర్ప రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

ఏటూరునాగారం: మండలంలోని పలు గ్రామాలకు చెందిన నిరుపేదలకు ఏటూరునాగారం బ్లడ్‌డోనర్స్ నిర్వాహకులు శుక్రవారం నిత్యావసర సరుకులు అందజేశారు. దాతల సహకారంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు బ్లడ్ డోనర్స్ అధ్యక్షుడు వహీద్ తెలిపారు. తిరుపతి, సంతోష్, లక్కి, శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

వంట పత్రాల అందజేత

మండలంలోని కొండాయిలో ఇటీవల వరదలకు సర్వస్వం కోల్పోయిన వరద బాధితులకు శుక్రవారం కన్నాయిగూడెం మండలంలోని కంతనపల్లి గ్రామానికి చెందిన గ్రామస్తులు, యూత్ సభ్యులు వంట పత్రాలను అందజేశారు. దబ్బగట్ల శ్రీకాంత్, దబ్బగట్ల శ్రీరాములు, కోరం సురేందర్, దబ్బగట్ల రాజు, అశోక్ ఉన్నారు.

చర్య తీసుకోవాలి

ఏటూరునాగారం: మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం శెట్టిపల్లి గ్రామానికి చెందిన నేతకాని సామాజిక వర్గానికి చెందిన దుర్గం బాపుపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, దాడి చెసిన శెట్టిపల్లి గ్రామానికి చెందిన సూరం రామిరెడ్డిపై చర్య తీసుకోవాలని నేతకాని సంఘం జిల్లా అధ్యక్షుడు జాడి రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన నేతకాని సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. నేతకాని సామాజిక వర్గానికి చెందిన దళిత రైతు దుర్గం బాపు ఎద్దులు తన పొలంలోకి వెళ్లాయని, అర్థం లేని కారణంతో పదజాలంతో తిడుతూ ఇంటి నుంచి బజారుపై ఇడుస్తూ కొట్టుకుంటూ వెళ్లి, ఒక పశు మాదిరిగా తాడుతో చేతులు కట్టేసి విచక్షణ రహితంగా కొట్టడమైనది హేయమైన చర్య అని ఆయన అన్నారు. నిందితుడిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో భిక్షపతి, మల్లయ్య, నర్సింగరావు, తదితరులు పాల్గొన్నారు.